


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 22, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు

- సీఎం రేవంత్
- పాలమూరు పేరు చెప్పి రాజకీయాలు
- జిల్లాకు చేసిందేమీ లేదు

అక్షర విజేత,పాలమూరు

పాలమూరు జిల్లాను గత పాలకులు పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ సాధించుకున్నా ఈ జిల్లాకు న్యాయం జరగలేదని విమర్శించారు.నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన సీఎం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూబీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లుగా ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

-మిగతా 2లో



## రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం



వివరాలు 3లో..

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

అక్షర విజేత, హైదరాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అస్వస్థతకు గరయ్యారు. ఉదర సంబంధిత సమస్యల కారణంగా ఆమె గురువారం ఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరినట్లు ఆలస్యంగా తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం సాయంత్రం ఆమెను ఇంటికి పంపిస్తామని ఆస్పత్రి

-మిగతా 2లో





## స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకం.. కేసీఆర్ కి ఆహ్వానం !


## మద్దతు ధర లేని పసుపు బోర్డు గుండు సున్నాతో సమానం

-పల్లె గంగారెడ్డి , ఎంపీ అరవింద్ మద్దతు ధర వచ్చే వరకు నిజామాబాద్ కు రావొద్దు
-నామమాత్రపు బోర్డుతో ఒరిగిందేమీ లేదు. మద్దతు ధర తెచ్చే పసుపు బోర్డు కావాలి
-మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి




అక్షర విజేత, నిజామాబాద్ :

నిజామాబాద్ లో పసుపు ధర పది వేలు ఉంటే సాంగ్లి మార్కెట్ లో 13 వేలు ఉందని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ లో పసుపు ప్రధాన వాణిజ్య పంట అని కుటుంబం మొత్తం 9 నెలలు కష్టపడి పని చేస్తే పసుపు చేతికొస్తుందని అలాంటి పసుపు ఒకప్పుడు క్వింటాల్ అమ్మితే తులం బంగారం వస్తుండేనని, ఇప్పుడు



## చైనాలో కొత్త వైరస్..

- గబ్బిలాల్లో గుర్తించిన పరిశోధకులు
- జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి

వివరాలు 2లో..

## సఫారీలు సూపర్..!

- ఆరంభం అదుర్స్
- ఆఫ్ఘాన్ పై ఘన విజయం

వివరాలు 2లో..



## హైదరాబాద్‌లో 'గ్రేప్ ఫెస్టివల్'..




వివరాలు 2లో..

## పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైంది

- సీఎం రేవంత్ పై హరీష్ రావు విమర్శనాస్త్రాలు
- బిఆర్ఎస్ కృషితోనే అత్యధికంగా సాగునీటి వసతి కలిగిన జిల్లాగా పాలమూరు
- ఉత్త వాగుడే తప్ప.. ఒక్క వాగు మీద కూడా ఒక్క ఇటుక పెట్టలే
- రేవంత్ సవాల్ స్వీకరించిన హరీష్ రావు

వివరాలు 2లో..



# చైనాలో కొత్త వైరస్..

అక్షర విజేత, హైదరాబాద్:

చైనాలో మరో కొత్త వైరస్ వెలుగులోకి వచ్చింది. గబ్బిలాలలో ఈ వైరస్‌ను గుర్తించిన పరిశోధకులు% ఇది కోవిడ్ తరహా వైరస్ అని నిర్ధారించారు. జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందుతుందని తేల్చారు.గబ్బిలాల్లో గుర్తించిన ఈ వైరస్‌కు హెచ్‌కేయూ5-కోవ్-2గా పేరు పెట్టారు. ఇది కొవిడ్19కి కారణమైన సార్స్-కోవ్2 మాదిరిగా ఉందని పరిశోధనల్లో తేలింది.

ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తో పాటు ప్రాణాంతక మెర్స్-కోవ్ ఉప రకానికి చెందినదిగా పరిశోధకులు తేల్చారు. దీనిని హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా వెల్లడించారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్‌లోని జపనస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాలలో గుర్తించారు. అయితే, ఈ వైరస్ ప్రభావం కొవిడ్‌తో పోల్చితే తక్కువేనని వెల్లడించారు.

# సఫారీలు సూపర్..!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈరోజు జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తమ తొలి మ్యాచ్‌లో అదిరే బోణీ కొట్టింది. కరాచీ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 107 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. ఆఫ్ఘనిస్థాన్ ముందు 316 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలుత బ్యాటింగ్ లో దుమ్ము రేపిన సఫారీలు%ా% ఆ తర్వాత బౌలింగ్ లోనూ బెంబేలెత్తించారు. ఫలితంగా భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ 208 పరుగులకే కుప్పకూలింది.అయితే, అఫ్గాన్ బ్యాటర్లలో రహ్మత్ షా (90) ఒంటరి పోరాటం చేసినా%ా% ఫలితం లేకుండా పోయింది. రహమత్ షా మినహా మరే ఆటగాడు కనీసం 20 పరుగులు కూడా చేయకుండా పెవిలియన్ చేరాడు.అంతకముందు తొలి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగింది. ఆ జట్టు ఓపెనర్ యువ ఆటగాడు రియాన్ రికెల్టన్ (103) తొలి వన్డే సెంచరీని సాధించాడు. ఆఫ్ఘాన్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కంటూ శతకొట్టాడు. ఇక కెప్టెన్ టెంబ బావుమా(58), రాస్సీ వాన్ డెర్ డుసెన్ (52) లు హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆఖరి ఓవర్లలో ఐడెన్ మార్క్రామ్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్ 52 నాటౌట్), వియాన్ ముల్డర్ (6 బంతుల్లో 12 ఒక పోరు, సిక్స్) బౌండరీలతో బెంబేలెత్తించారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 315 పరుగులు సాధించింది.కాగా, ఈ టోర్నీలో భాగంగా రేపు (శనివారం - ఫిబ్రవరి 22న) ఆస్ట్రేలియా -ఇంగ్లండ్ జట్లు (గ్రూప్ బీ) తలపడనున్నాయి.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

బోర్డు మేనేజ్‌మెంట్ చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ప్రస్తుతం ఆమె గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నిపుణుల సంరక్షణలో ఉన్నారు. ఆమెకు కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిసింది. సోనియాకు గత డిసెంబరులో 78 ఏళ్లు నిండాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోనియా చివరిసారి ఫిబ్రవరి 13న బహిరంగంగా కనిపించారు.

# స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకం.. కేసీఆర్ కి ఆహ్వానం !

## 23న మహా కుంభాభిషేకం
## మార్చి1నుంచి 11వరకు జరిగే
## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు

అక్షర విజేత, యాదగిరిగుట్ట

గత కేసీఆర్ ప్రభుత్వం పునర్నిర్మాణం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం స్వర్ణ విమాన గోపురానికి ఈ నెల 23న మహా కుంభాభిషేకం జరగనుంది.ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, యాదగిరిగుట్ట పునర్నిర్మాణవేత్త, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.అనంతరం మార్చి 1 నుంచి 11వరకు జరిగే యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కేసీఆర్ కోరారు. ఈ మేరకు యాదగిరి గుట్ట దేవస్థానం ప్రధాన అర్చకుడు, ఆలయ కార్యనిర్వహణాధికారులతో కూడిన బృందం శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసింది. ఆలయ అర్చకులు కేసీఆర్‌ను వేద మంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, డీఈవో భాస్కర్, ప్రధాన అర్చకులు నరసింహమూర్తి, కిరణ్ కుమారాచార్యుల, పీఆర్‌వో రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర లేని పసుపు బోర్డు గుండు సున్నాతో సమానం

తులం బంగారం దేవుడెరుగు ప్రస్తుతం రెండు గ్రాములు కూడా రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ లో దళారులను అరికట్టాలన్నారు. బిజెపి ఎం ఎస్ పి ఎం ఎస్ పి లేని పసుపు బోర్డు పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు మూడు నాలుగు రోజులు పసుపు కుప్పలమీద పడుకునే పరిస్థితి ఏర్పడుతుందని, పసుపు బోర్డు కార్యాలయం డిల్లీలో, చైర్మన్ అంకాపూర్ లో ఎంపీ అరవింద్ హైదరాబాద్ లో ఉంటే రైతులకు ఇలాంటి తిప్పలు తప్పవని గుర్తు చేశారు. మద్దతు ధర ఇవ్వలేక పోవడంతో రైతులు ధగ పడుతున్నారన్నారు. నిజామాబాద్ మార్కెట్ గంజ్ చాలా పెద్దదని, నిర్మల్, జగిత్యాల, కోరుట్ల, ఆర్మూర్,బాల్కొండ. రూరల్ నియోజక వర్గాల రైతులు పసుపు రైతులు పశుపును క్రయ విక్రయాలు ఇక్కడే జరుగుతాయన్నారు. అలాంటి మార్కెట్ లో పసుపు ధర క్వింటాల్ కు 8, 9 వెలకు తగ్గిపోవడానికి కారణం కాంగ్రెస్, బీజేపీ లు కారణమన్నారు. మార్కెట్ లో ఒకటి రెండు కుప్పలకు పదివేలు, పదివేల ఒక్క రూపాయి, రెండు అని చెప్పి మిగితా వారి పసుపు ను తక్కువకు కొంటున్నారన్నారు. ఇనాం లో 10 వేలకు తక్కువ ఇవ్వొద్దని చెప్పిన దళారులు పక్క దారుల్లో 8500 కొంటున్నారన్నారు. కటాఫ్ రేట్ తగ్గించే ఆలోచనలో అన్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. గంజ్ లో ఉన్న ప్రతి కుప్ప ఈ వేలం లో కొనల్సిందే అన్నారు. పసుపునకు తక్కువకు అమ్మేలా చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలన్నారు. ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పసుపున కు మద్దతు ధర 12 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారని, గంజ్ లో పది వెలు వస్తె మరో రెండు వెలు క్వింటాల్ కు చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని నియోజక వర్గాలలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఇంచార్జీలు సీఎం దృష్టికి తీసుకవెళ్లాలని కోరారు. బిజెపి ప్రభుత్వం 2019 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన పది రోజుల్లో పసుపు బోర్డు తెస్తామని, మద్దతు ధర అని చెప్పి ఐదు ఏళ్ళ తరువాత పసుపు బోర్డు తెచ్చిరని, పసుపు బోర్డు వచ్చిన తరువాత పసుపుకు తక్కువ ధర ఉంటుందని, పసుపు బోర్డు లేనపుడు క్వింటాల్ కు 16000, 23000 ఉండేనని, ఇప్పుడు పది వెలు మాత్రమే ఉందన్నారు. మద్దతు ధర లేని పసుపు బోర్డు గుండు సున్నా తో సమానమన్నారు. చైర్మన్ అంకాపూర్ లో పసుపు బోర్డు కార్యాలయం డిల్లీలో ఉండడం గందర గోలంగా మారిందన్నారు.బిజెపి గతంలో 16000 వేలు ధర ఉంటే మోడీ కి పాలాభి షేకం చేసిన అరవింద్. ఇప్పుడు పది వెలు ఉంటే అరవింద్ ఎటు వెళ్ళావని ప్రశ్నించారు. పల్లి గంగారెడ్డి, ఎంపీ అరవింద్ లను ఒకటే డిమండ్ చేస్తున్నమని నామ మాత్రం బోర్డు సరి పోదని, రైతులను శిక్షించడం భావ్యం కాదన్నారు. పసుపు బోర్డు వస్తే పల్లె గంగారెడ్డి కి చైర్మన్ పదవి వచ్చింది. తప్ప పసుపు రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. సాంగ్లీ లో వచ్చిన రేట్ వచ్చేలా చూడాలన్నారు. పసుపు కటక్ రేట్ కంటే తక్కువ రేట్ వచ్చేలా దళారులు కొంటే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎల్ అర్ ఎస్ ప్లాట్స్ రెగ్యులరైజ్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారని, ప్లాట్స్ యజమానులు ఎవరు కూడా ఒక్క రూపాయి కట్టవద్దని అన్నారు. ఈ సమావేశంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ రెడ్ కో చైర్మన్ అలీమ్, నగర అధ్యక్షులు శిర్ప రాజు, సత్య ప్రకాష్, పసుపు రైతులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు

ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారని, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధమని, గత పదేళ్ల పాలనపై చర్చిద్దామని, ఈ చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు.

తన మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారని సీఎం ఆరోపించారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దని సూచించారు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

గతంలో పాలమూరు పేరు చెప్పి కొందరు సీఎంలు రాజకీయాలు చేశారు కానీ%ా% జిల్లాకు చేసిందేమీ లేదని రేవంత్ ఆరోపించారు. నెట్టెంపాడు, భీమా, సంగంబంధం, కోయిలసాగర్, కల్వకుర్తి ప్రాజెక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్లలో పూర్తి చేసి ఉంటే నేడు ఏపీ సీఎం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదన్నారు. వైఎస్సార్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని విమర్శించారు.

# పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కృష్ణా జలాలను ఏపీ యదేచ్ఛగా తరలించుకపోతుంటె ఆపడం చేతగాక మా మీద రంకెలేస్తున్నావు అని మండిపడ్డారు. పాలమూరును ఎడారిగా మార్చిన పాపపు పార్టీలైన తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలతో అంటకాగిన రేవంత్ రెడ్డి పాలమూరుకు ద్రోహం చేశారు అన్నారు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి, పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్ అని హరీష్ రావు అన్నారు.

“తనకు అలవాటైన పైశాచిక భాషలో పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు ఆడిండు. పిచ్చి ప్రేలాపనలు పేలిండు. పాలు తాగి రొమ్ము గుద్దిన చరిత్ర నీది. అది చరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. ఆ చంద్రబాబుకు పాద సేవ చేస్తూ పాలమూరు ప్రయోజనాలను కాలరాచిన నీ పాపమే పాలమూరుకు శాపమైంది. పాలమూరు ను ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీ లది అయితే ఆ రెండు పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది.

పోతిరెడ్డిపాడు పొక్క పెంచుతామన్నందుకే కదా నీ దరిద్రపు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మేం బయటకు వచ్చినాము. నదీ జలాల్లో మీ కాంగ్రెస్ చేస్తున్న ద్రోహానికి వ్యతిరేకంగానే ఆనాడు 40 రోజులు పాటు అసెంబ్లీనీ స్థంభింప చేసినం. నువ్వు వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా?

పోతిరెడ్డి పాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చింది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. చరిత్ర మరచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెత ను గుర్తు చేస్తోంది. చంద్రబాబు కు ఊడిగం చేసినా మోడీ కి భయపడి బడే భాయ్ అన్నా%ా% అది రేవంత్ లాంటి ఊసరవెల్లి కే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు, నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే.

పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైంది.

రేవంత్ నోరుంది కదా అని అడ్డగోలుగా మాట్లాడకు, నువ్విప్పుడు బాధ్యత గల ముఖ్యమంత్రివనే విషయం మరచిపోకు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన ఘాతకుడివి నువ్వే. కాంగ్రెస్ నాయకులు వేసిన కేసులను ఎదుర్కొని 90% పనులు పూర్తి చేసినం. మిగిలిన 10% పనులు చేయకుండా కావాలని పండపెట్టి పాలమూరు ప్రజల ఉసురు పోసుకుంటున్న ఊసరవెల్లివి నువ్వు.

పాలమూరు ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తే జనం కేసీఆర్ పేరుని తలుచుకుంటరనే కుళ్ళు బుద్ధితోని కావాలనే ప్రాజెక్టు పనులను పండబెట్టినవు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి చేస్తే కొడంగల్ నారాయణపేటకు కూడా నీళ్లు వస్తాయి. కేవలం మీ స్వార్థం కోసం, కమిషన్ల కోసం నారాయణపేట ఎత్తిపోతల పథకాన్నీ తెరమీదకు తెచ్చినవు.

నీ దరిద్రపు కాంగ్రెస్ రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లము. నిన్ను ఎన్నుకున్న ఖర్మానికి పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైంది.

బిఆర్ఎస్ కృషితోనే అత్యధికంగా సాగునీటి వసతి కలిగిన జిల్లాగా పాలమూరు

కాంగ్రెస్ పాలనలో వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్. వలస బోయిన వాళ్లను వాపస్ తెచ్చింది కేసీఆర్. మీ పాలనలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చింది కేసీఆర్.

కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టుల్లో 2014 వరకు కేవలం 27వేల ఎకరాలే సాగైతే, ప్రాజెక్టుల పనులు పూర్తిచేసి దాన్ని ఆరున్నర లక్షల ఎకరాలకు పెంచింది కేసీఆర్. జూరాలకు సంబంధించి కర్ణాటకలో ఉన్న సబ్మర్జెన్స్ కాంపెన్సేషన్ చెల్లించి పూర్తిస్థాయిలో నీటిని నింపి లక్ష ఎకరాల పూర్తి ఆయకట్టుకు నీరు అందించింది కేసీఆర్.

ఆర్డీఎస్ కింద మీ దరిద్ర బోర్డు పాలనలో 30 నుంచి 35000 ఎకరాలకు మించి ఎన్నడూ సాగయ్యేది కాదు. మేము తుమ్మిళ్ల ఎత్తిపోతల పూర్తి చేసి రాజోలి బండ పూర్తి ఆయకట్టుకు నీళ్ళు అందించినం. మిషన్ కాకతీయతో చెరువులను బాగు చేసి మరో రెండు లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించినం.

పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించిన ఘనత మాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తికాగానే మరో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. బిఆర్ఎస్ చేసిన కృషితోనే రాష్ట్రంలో అత్యధికంగా సాగునీటి వసతి కలిగిన సస్యశ్యామల జిల్లాగా పాలమూరు మారుతుంది.

ఉత్త వాగుడే తప్ప.. ఒక్క వాగు మీద కూడా ఒక్క ఇటుక పెట్టలే

ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని అర్భకుడివి నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా%ా%. సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. ఉత్త వాగుడే తప్ప ఒక్క వాగు మీద కూడా ఒక్క ఇటుక పెట్టని ఒక్క చెక్ డ్యాం కూడా వదరుబోతువు నువ్వు. 14 నెలల్లో ఒక్క చెక్ డాం కూడా కట్టని చేతగాని ముఖ్యమంత్రివి నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా ? చెల్లని రూపాయికి గీతలెక్కువ, చేతగాని రేవంత్ రెడ్డికి కోతలెక్కువ. నీ పనికిమాలిన పద్నాలుగు నెలల పాలన మీద చర్చకు నేను సిద్ధం. నీ సవాలను స్వీకరిస్తున్న.

రేవంత్ సవాల్ స్వీకరించిన హరీష్ రావు

ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దాము నువ్వే చెప్పు. నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా. నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా.

నీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో పాటు, రుణమాఫీ సంగతి, రైతుబంధు సంగతి, మహాలక్ష్మి పథకం సంగతి, పెంచవలసిన పెన్షన్ల సంగతి, నిరుద్యోగ భృతి సంగతి, ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఏల సంగతి, పెన్షనర్లకు ఇవ్వని పెన్షన్ బెనిఫిట్ ల సంగతి సకలం చర్చిస్తా.

నీ పిచ్చి ప్రేలాపనలను ఉతికి ఆరేసి చాకిరేవు పెడతా. రేవంత్ రెడ్డి కుసంస్కారి కనుకే కేసీఆర్ పై కక్ష పూరిత ఆరోపణలు. దవడలు పగల గొట్టాల్సివస్తే అన్నింటా దగా చేసి ఏపీ కృష్ణా జలాల దోపిడీని నిలువరించలేకపోతున్న నీ దవడనే పగలగొట్టాలి.

అరుపులు, పెడబొబ్బలతో రాష్ట్ర సాగు, తాగు నీళ్ల కష్టాలు తీర్చలేవు రేవంత్ రెడ్డి. నిందలు వేయడం మాని నదీజలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడు. కడుపులో విషం పెట్టుకుని కుళ్ళు కుతంత్రాలతో పాలన చేస్తే ఫలితాలు రావు. అబద్దాల కోసం అజ్ఞానిలా నీ బుర్రను వాడే బదులు పది మందికి ఉపయోగపడేలా పాలన అందించడానికి ప్రయత్నించు రేవంత్ రెడ్డి” అంటూ హరీష్ రావు మండిపడ్డారు.

# హైదరాబాద్‌లో ‘గ్రేప్ ఫెస్టివల్’ ..

అక్షర విజేత, హైదరాబాద్:

రాజేంద్రనగర్ ద్రాక్ష పరిశోధన క్షేత్రంలో గ్రేప్ ఫెస్టివల్ కొనసాగుతోంది. సీజన్ ఆరంభం కాకముందే వచ్చేసిన వేసవి ఎండలు సైతం లెక్క చేయకుండా సందర్శకులు ఈ ద్రాక్ష మేళాకు తరలి వస్తున్నారు. జంట నగరాల నలుమూలల నుంచి ద్రాక్ష ప్రేమికులైన చిన్నారులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి క్షేత్రం అంతా కలియ తిరుగుతూ పండ్ల రుచులు ఆస్వాదిస్తున్నారు. ఈనెల 19న ప్రారంభమైన ఫెస్టివల్ పది రోజుల పాటు కొనసాగనుంది.

ఈ ఏడాది దేశవ్యాప్తంగా ద్రాక్ష పంట మార్కెటింగ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరంలో ఎక్కడ చూసినా కేవలం రెండు మూడు రకాల ద్రాక్ష పండ్లు మాత్రమే లభిస్తున్నాయి. ఈ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసి సాగు చేసిన వివిధ రకాల పండ్లు లభ్యమవుతున్నాయి. దాదాపు 65 రకాల ద్రాక్ష అందుబాటులో ఉండటంతో.. అవి స్వయంగా తెంపుకొని కొనుగోలు చేస్తూ సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారాంతపు సెలవుల్లో పెద్ద ఎత్తున నగరవాసులు ఈ గ్రేప్ ఫెస్టివల్ సందర్శించి సందడి చేస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.



# గజ్వేల్‌కు చేరుకున్న భద్రాచల గోటి తలంబ్రాలు

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షకు స్వీకారం
## రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయం - మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :**

భద్రాచల సీతారాముల వారి కళ్యానానికి గోటితో ఓలిచిన తలంబ్రాలు వాడుతారు. వీటికి సంబందించిన వడ్లు శు క్రవారం రోజు భద్రాచలం నుండి 250కిలోల వడ్లు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందాయి. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంతానికి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు (వడ్లు) తీసుకురావడం తెలంగాణ ప్రాంతం నుండి రామకోటి సంస్థకు అవకాశం ఇవ్వడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. గత 26 సంవత్సరాల కృషిని భద్రాచల దేవస్థానం గుర్తించడం రామకోటి రామరాజును పలు మార్లు సన్మానించడం గర్వించదగ్గ విషయం అన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామకోటి సేవలు అభినందనీయం అని ప్రజలను భక్తిమార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ రామకోటి లిఖింపజేస్తూ భద్రాచలంలో శ్రీరామనవమి రోజున శ్రీ సీతారామ కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాలు ఇక్కడి నుంచి పంపే విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజు అభిందనీయుడు అని అన్నారు.అలాగే రామకోటి స్వప్నం రామకోటి స్థూపం కోసం స్థలం ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కృష్ణాలయం ప్రతినిధులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రాములు, అత్తెలి లక్ష్మయ్య, గుంటుకు శ్రీను, సమీర్, నక్క రాములు గౌడ్, యాదగిరిగ పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం

## ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికిన జిల్లా అధికారులు





**అక్షరవిజేత వికారాబాద్ ప్రతినిధి**

రేణుక ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దుద్యాల్ మండలం, పోలేపల్లి సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు మధ్యాహ్నం ఒంటిగంటకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఇన్స్ పెక్టర్ ఆఫ్ జనరల్ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, రామ్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. హెలిప్యాడ్ సమీపంలో ముఖ్యమంత్రి సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వాసు దేవరెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో పాటు దౌల్తాబాద్, దుద్యాల్ తాసిల్దార్లు గాయత్రి, కిషన్ లు ఉన్నారు.



# నరేందర్ రెడ్డి గెలుపు కరీంనగర్ మలుపు

- ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- గ్రాడ్యుయేట్ మేనిఫెస్టోను అమలు చేస్తాం
- నరేందర్ రెడ్డి గెలుపు కోసం తానే స్వయంగా మేనిఫెస్టోను రూపొందించాను
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు
- అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్
- నరేందర్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం
- వాకర్స్, క్రీడాకారులు, యువకులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



**అక్షరవిజేత, కరీంనగర్:**

క్రీడాకారులు వాకర్స్ యువకులు గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శు క్రవారం ఉదయం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ కార్పొరేటర్లతో కలిసి వెలిచాల రాజేందర్ రావు మార్నింగ్ వాక్ నిర్వహించారు స్టేడియం మొత్తం కలియ తిరిగి క్రీడాకారులు యువకులు వాకర్స్ ను కలిశారు ఈ సందర్భంగా రాజేందర్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి అందరూ అండగా ఉండి గెలిపించాలని కోరారు అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని పేర్కొన్నారు ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తారని పిల్లల ఫీజులో రాయితీ పేద పిల్లల విద్యార్థులకు ఉచిత విద్యాబోధన అందిస్తారని తెలిపారు కరీంనగర్లో అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు ఆయనను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత ధైర్యం కల్పించాలని సూచించారు తద్వారా మరింత రెట్టింపు ఉత్సాహంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటి వరకు కనీవిని ఎరుగని రీతిలో చారిత్రాత్మకంగా ఎప్పుడు ప్రవేశ పెట్టని విధంగా తానే స్వయంగా గ్రాడ్యుయేట్ మేనిఫెస్టోను రూపొందించానని తెలిపారు నరేందర్ రెడ్డి గెలుపు కోసం శ్రమించి తానే మేనిఫెస్టోను రూపొందించానని గురువారం రాత్రి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారని చెప్పారు నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మేనిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని కృత నిశ్చయంతో అమలు చేసి తీరుతామని ఘంటా పదంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు యువతీ యువకుల కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని తెలిపారు ఇందులో యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి నైపుణ్యం పెంచే దిశగా ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మరింత ధైర్యం ఇవ్వాలని రాజేందర్ రావు సూచించారు రాబోయే ఐదు రోజుల పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వాడవాడను ప్రతి గ్రాడ్యుయేట్ ను కలిసి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా కష్టపడి పనిచేయాలని రాజేందర్ రావు సూచించారు దాదాపు నాలుగు గంటల పాటు అంబేద్కర్ స్టేడియంలో వాకర్సు వాలీబాల్ బ్యాడ్మింటన్ కోర్టు పోలీసు ఉద్యోగుల కోసం శిక్షణ పొందుతున్న యువకులను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్ ఆకుల నరసన్న మాచర్ల ప్రసాద్ పులి ఆంజనేయులు పత్తేం మోహన్ టేలా భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



**అక్షర విజేత సిద్ధిపేట**

పాఠశాల మరియు కళాశాల ప్రాంగణంలోని తరగతి గదులను, భోజనశాలను, వంటశాలను, డార్మెటరీని తనిఖీ చేశారు. మరియు బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.పాఠశాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని తప్పకుండా పాటించాలనిప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులతో సంభాషించారు.విద్యార్థులను వారి సిలబస్ గురించి, జరుగుతున్నటువంటి పరీక్షల గురించి మరియు ప్రతిరోజు నిర్వహించే స్లిప్ టెస్ట్ గురించి వాకబు చేశారు. విద్యార్థులను వారి సబ్జెక్టులలోని కొన్ని ప్రశ్నలు అడిగి వారి పురోగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు,సూచనలు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాను ప్రకాష్, తహసీల్దార్ సలీం,మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలి




**అక్షర విజేత సిద్ధిపేట**

కమిషనర్ అశ్రిత్ కుమార్ సిద్దిపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో ఉదయాన్నే పర్యటించడం జరిగింది. పట్టణంలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న సమయంలో రంగదాంపల్లి మంచినీటిని వృధా చేయడం గమనించి మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఇంటి యజమానులకు సూచించారు. పట్టణానికి మంచినీటిని సరఫరా చేయడానికి ఎంతో కృషి చేయాల్సి వస్తుందని, ఖర్చుతో కూడుకున్నదని కావున పట్టణ ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకొని నీటిని వృధా చేయకూడదని సూచించారు.నల్లాలకు మోటార్లు బిగించవద్ద ని సూచించారు. ఇంట్లో వెలబడే చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా రోజు ఉదయాన్నే వచ్చే మున్సిపల్ చెత్త వాహనానికి మాత్రమే అందజేయాలని సూచించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో ఇళ్ళ మధ్యలో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, చీదు పెరిగి ఉండడం గమనించి వెంటనే అట్టి ఖాళీ స్థలం యజమానికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. వేములవాడ కమాన్ నుండి సిరిసిల్ల రోడ్డు వైపుగా పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న సమయంలో రోడ్డు వైపున ఉన్నటు వంటి ఇసుక వెంటనే శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు.మురికి కాలువలు సిల్ట్, చెత్త లేకుండా తొలగించాలన్నారు.అనంతరం బుస్సాపూర్ లోని రిసోర్స్ పార్కు నిర్వహించారు.



# విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు
## నిర్మల్ జిల్లా పాలనాధికారి .అభిలాష అభినవ్



**అక్షరవిజేత మామడ:**

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్య,నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మామడ మండలం రాసిమెట్ల ప్రభుత్వ ఐటిడిఏ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల గదులను పరిశీలించి ప్రతి రోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుధ్యాన్ని నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలకు హాజరవుతూ వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టాకు, అటెండెన్స్, తదితర రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహిస్తూ వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల ప్రత్యేక తరగతులకు నిర్వహించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్, డీఎస్ఓ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## సిద్ధిపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



అక్షర విజేత సిద్ధిపేట

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బైరి శంకర్ ముదిరాజ్ను బీజేపీ జిల్లా నేత తోడుపునూరి వెంకటేశం సన్మానించారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పలువురు పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. వారితో సీనియర్ నాయకులు గుండ్ల జనార్ధన్, సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షుడు పుల్లయ్య వెంకట్ గౌడ్ (ఏయిర్టెల్), రాగారం శ్రీనివాస్, పోతరాజు, బందారం కనకరాజు ఉన్నారు.

## కామన్ డైట్ మెనూ
## తూచా తప్పకుండా అమలు చేయాలి



అక్షర విజేత సిద్ధిపేట



జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బిసి వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించి బీసీ హాస్టల్లో కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ మరియు ఇంప్లిమెంటేషన్ లో ఎదురయ్యే సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉదయం వివిధ రకాల అ బ్రేక్ ఫాస్ట్ ఆహార పదార్థాలను వండేందుకు సరిపడా వంట పాత్రలు లేవని వాటిని సమకూర్చాలని, కూరగాయలు, నాన్ వెజ్, ఫ్రూట్స్, పాలు, పెరుగు టెండర్ ద్వారా హాస్టళ్లకు సప్లై చేయాలని హెచ్ డబ్ల్యుఓ లు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు బలంగా మరియు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రూపొందించిన కామన్ డైట్ మెనూ తప్పకుండా విద్యార్థులకు అందించాలనిఅన్నారు. మార్కెట్లో అన్ని రకాల కాయగూరలు,ఆకుకూరలు అందుబాటు లో ఉన్నాయని ప్రతీ రోజు ప్రతీ పూటకు సూచించిన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని అన్నారు. హాస్టళ్లకు వంట పాత్రలను సరఫరా చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని బీసీ వెల్ఫేర్ హాస్టల్లను సందర్శించి ఆయా హాస్టల్ లో గల సమస్యలను తెలుసుకొని, అవసరమైన రిపేర్ల వివరాలను నమోదు చేసుకొని నివేదిక అందించాలని జిల్లా ఇన్చార్జి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు డిఆర్డిఓ నాగరాజమ్మను ఆదేశించారు.

## పాఠశాలలను తనిఖీ
## చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం అమరేందర్ రెడ్డి




అక్షరవిజేత, పాపన్నపేట

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఎలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి తనిఖీ చేశారు.కాంప్లెక్స్ పరిధిలోని హసన్ మహమ్మద్ పల్లి, హసన్ మహమ్మద్ పల్లి తండా, ఎల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. వందశాతం అపార్ విద్యార్థుల ఎంట్రీ పూర్తి అయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి సాయిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్లో స్వాధీనం





అక్షర విజేత సిద్ధిపేట

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఐపీఎస్ మాట్లాడుతూసెల్ ఫోన్ ఎక్కడైనా డిపోయిన,ఎవ్వరైనా దొంగలించక పోయినా వెంటనే సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది.ఒక్కోసారి ఫోన్ కనిపించక పోయినా ఎక్కడైనాపోగొట్టుకున్నా.. ఎవరైనా దొంగిలించినా.ఆ బాధ వర్ణణాతీతం.ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీ ఈ ఐ ఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్. సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని మేడమ్ గారు తెలిపారు.సీఈఐఆర్ వర్టికల్ సిబ్బంది నలుగురు కానిస్టేబుళ్లు ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేసిన పోలీస్ కమిషనర్. స్వామి, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్.మహేష్, రాజగోపాలపేట పోలీస్ స్టేషన్. అనిల్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్.రవి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఫోన్లు దొరికిన బాధితుల అభిప్రాయాలు పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ సిద్దిపేట పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి పోలీస్ కమిషనర్ కి పోలీస్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీఈఐఆర్ మానిటర్ మహిళ కానిస్టేబుల్ స్వప్న, ఐటీ సెల్ సిబ్బంది స్వామి, రాజిరెడ్డి, హరీష్, శ్రీకాంత్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన మేరకు మాత్రమే
# సోషల్ మీడియా ఉపయోగించాలి

- చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు
- నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది
- సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



అక్షర విజేత సిద్ధిపేట

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శుక్రవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు,గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి,

బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి,

ఎవరైనా వేధించిన రోడ్డు పై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జీవన్, డాక్టర్ సువర్ణ, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి భాష అమృతం లాంటిది



**మాతృభాషకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**
**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం లో డీఈఓ రాధా కిషన్**




అక్షరవిజేత,పాపన్నపేట

తల్లి భాష అమృతం లాంటిదని, తల్లి భాషను మరవద్దని, మాతృభాషకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్న పేటలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పద్య పఠనం పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీఈఓ రాదాకిషన్ మాట్లాడుతూ, మాతృభాష తల్లి ద్వారా వస్తుందని, ప్రతి విద్యార్థికి తల్లే మొదటి గురువని , ఆమె ద్వారా వినడం ,మాట్లాడడం నేర్చుకుంటాడని, ఇక గురువుద్వారా చదవడం, రాయడం నేర్చుకుంటాడని ఆయన వివరించారు. అందుకే ప్రతి ఒక్కరు ఎన్ని భాషలు నేర్చిన



మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో తల్లిదండ్రులు ఇంగ్లీషు భాష పై మక్కువ పెంచుకోవడం మూలంగా తమ పిల్లలకు ఇంగ్లీషు రావాలని ఆశిస్తూ మాతృ భాషను పక్కకు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ అయినా హిందీ అయినా మాతృభాష తర్వాతే అని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాపన్నపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన పద్య పఠనం, ధారాళంగా చదవడం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందించారు. ధారాళంగా చదవడంలో చీకోడ్ పాఠశాల చెందిన మోక్షిత, నార్సింగి పాఠశాలకు చెందిన పావని ప్రతిభ కనపరచగా, పద్య పఠనం పోటీలలో అరికెలకు చెందిన భావన, రాకేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో

ఏఎంఓ సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, తెలుగు ఉపాధ్యాయులు అంజా గౌడ్, మంగ నర్సింలు, భట్టు నాగరాజు తో పాటు ఉపాధ్యాయులు అంజనా చారి, శ్రావణి, అశ్విని, వినీత , బాబు, శరణ్య తోపాటు పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి

- కార్మికులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- కార్మికులను అన్ని విధాలుగా ఆదుకున్న కేసీఆర్ ప్రభుత్వం
- ,బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి


రాష్ట్రంలోని వివిధ రంగాలలో పని చేస్తున్నా కార్మికులకు, (అంగన్వాడి, గ్రామపంచాయతీ, ఆశ , మున్సిపాల్, మెడికల్ అండ్ హెల్త్, మధ్యాహ్న భోజనం, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఆర్ పి లకు,)లకు, వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ముఖ్యమంత్రి ,రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, గత 4,5 నెలల నుండి రావలసిన పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు అయిన, టైగర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలన కార్మికుల పట్ల శాపంగా మారిందని, కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల నుండి వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ కుటుంబాలను పోషించుకోవడమే భారంగా మారిందని, తమ పిల్లల స్కూలు-కాలేజీ ఫీజులు కట్టలేక, ఇండ్ల అద్దెలు కట్టలేక, తమ కుటుంబాలను పోషించుకోవడానికి, రేషన్ తెచ్చుకోలేక, అనేక ఇబ్బందులు పడుతున్నారని, కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 21,000రూపాయల వరకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి, నేటికీ 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు జీతాలు పెంచక పొగ, కనీసం పాత జీతాలు అయినా ఐదు నెలల నుండి చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో పని చేస్తున్న కార్మికులు నెల నెల జీతాలు రాక, తమ కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, గుర్తు చేశారు. గ్రామాలలో పనిచేస్తున్న ( అంగన్వాడి, ఆశ, మున్సిపల్, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులకు , వివో ఏలకు, మున్సిపల్టీలలో పనిచేస్తున్న ఆర్ పిలకు, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో



బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ , వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు, భారీగా జీతాలు పెంచడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా, దేశంలోనే తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు 30 శాతం పి ఆర్ సి అమలు చేసి, కార్మిక వర్గాన్ని ఆదుకున్నాడని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నాడని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే, ఉద్యోగులు, కార్మిక వర్గం, వివిధ రంగాల ప్రజలు, జీతాలు రాక, కనీస సౌకర్యాలకు నోచుకోలేక, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని కదిలించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు, చేపడతామని హెచ్చరిస్తున్నాం.

# రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటిని పంపింగ్ చెయండి

**ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలి**
**యాసంగి పంట కాలం పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగునీటిని అందించాలి**
**రంగనాయక సాగర్ లో రెండు విడుతలుగా నీటిని పంపింగ్ చేయాలి**
**మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి మరో 2.5 టిఎంసిల నీటిని పంపింగ్‌కు ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వండి**



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని. ఈ యేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతుల పక్షాన లేఖ ద్వారా కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.దాని వలన రైతులకు మంచి పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు.ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని లేఖ లో పేర్కొన్నారు.

రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టి ఎం సిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.85 టీ ఎం సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా 2.5 టి ఎం సి ల నీళ్లు అవసరంఉన్నాయన్నారు. కావున మిడ్ మానేరు నుండి రెండు విడుతలుగా రంగనాయక సాగర్ లోకి నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు.రైతు లు సాగు నీళ్లు లేక తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేసారు.గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి కి రైతులకు సాగు నీరు అందించినట్టు గా ఈ యాసంగి పంట కాలం పూర్తి అయ్యేఅంత వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిచాలని సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన తమరికి విజ్ఞప్తి చేయుచున్నట్లు లేఖ ద్వారా కోరారు.

# నిరాశ,నిస్పృహల్లో నిరుద్యోగులు ఎమ్ఎల్సి అభ్యర్థి




అక్షర విజేత సిద్ధిపేట

రాష్ట్రంలో నిరుద్యోగులు,నిరాశ,నిస్పృహల్లో కూరుకుపోయా రని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఉద్యోగులు, నిరుద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు అందడం లేదన్నారు. వారిని ప్రభుత్వాలు గుర్తించకుండా తాత్సారం చేస్తున్నాయన్నారు. ప్రైవేట్ ఉద్యోగుల కుటుంబాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ 06 మందికి రూ.9,500/-వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి ? 9,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అంతర్జాలంలో చూసి అభిమానంతో గీసి..




అక్షరవిజేత మామడ:

ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ తన పాఠశాలకు సంబంధించిన విద్యా సంబంధించిన విషయాలను తరచుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు ఈ వీడియోలు ఇప్పటికే ఖండంతరాలు దాటి వెళ్లాయి ఈ క్రమంలోనే సార్ యొక్క వీడియో ఒక చిత్రకారుడి దృష్టిలో పడింది వెంటనే తన కలానికి పని చెప్పాడు చూసిందే తడవుగా సార్ యొక్క ముఖచిత్రాన్ని అద్భుతంగా గీసి తనకు కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు ఒకరోజు తను పని చేస్తున్న కార్యాలయంలో సెలవు తీసుకొని ఆశ్చర్యంగా సార్ పనిచేస్తున్న పొన్కల్ ఉన్నత పాఠశాలకు వచ్చి తనని తాను పరిచయం చేసుకొని మీ పై అభిమానంతో ఒక చిత్రాన్ని గీశానని అది మీకు కానుకగా అందిద్దామని వచ్చానని చెప్పాడు ఈ ఆశ్చర్యానందానికి లోనైన ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ వెంటనే ఆ చిత్రాన్ని చూసి మెచ్చుకొని ఆ చిత్రకారున్ని పూల బొకే శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సంఘటన మామడ మండలం పొన్కల్ ఉన్నత పాఠశాలలోచోటుచేసుకుంది ఎంతైనా అభిమాని అంతర్జాలంలో సార్ యొక్క చిత్రాన్ని తీసుకొని అభిమానంతో గీసి అందించడం బాగుంది కదూ!

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**
**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

అక్షరవిజేత,చొప్పదండి:



చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రచారం నిర్వహించారు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్,కొల ప్రభాకర్, చందు,చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు పథకాలు అందేలా చేస్తాం

**సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్**

**అక్షర విజేత మహేశ్వరం**



మహేశ్వరం నియోజకవర్గం అర్హులైన లబ్ధిదారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరించిన అర్ హామీలు అన్ని కచ్చితంగా అందేలా ముందు అస్తుగా పర్యవేక్షించి ప్రతి పేద వాడికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రతి ఒకరికి న్యాయం చేకూరే విధంగా చూస్తామని అని మహేశ్వరం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు గద్ద గూటి హరికృష్ణ ముదిరాజ్ తెలిపారు. హరికృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సీఎం రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలు ప్రతి గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తాం , ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో అర్హులైన అభ్యర్థులను గుర్తించి కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు చేరే విధంగా కృషి చేస్తా, హరికృష్ణ ముదిరాజ్ తెలిపారు,

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి






**అక్షర విజేత సిద్ధిపేట**

శుక్రవారం కలెక్టరెట్ జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధతో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో 20595 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 9770, సెకండ్ ఇయర్ 10815 మంది ఉన్నారన్నారు . పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందు బాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీఓలు సధానందం, చంద్రకళ, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్,విద్యుత్ శాఖ, ఆర్టీసీ,పోస్టల్,ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాతృ దినోత్సవ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుని వచన కవిత్వం

**అక్షర విజేత,చొప్పదండి:**



అంతర్జాతీయ తెలుగు భాషాదినోత్సవం ఫిబ్రవరి21సందర్భంగా వచన కవిత తెలుగు ఉపాధ్యాయులుచిప్ప ఓదయ్య తెలుగు జెడ్ పి హెచ్ ఎస్ పెరుకపల్లి ధర్మారం తెలుగు మీద మమకారంతో ఈ కవిత్వాన్ని అందించారు

అమ్మభాష తెలుగుభాష
1తెలుగుభాష
మాట్లాడుమురా
అమ్మను
మురిపించునురా
అమ్మ అన్న పదములోన
ఎంతో
కమ్మదనమున్నదిరా
అమ్మ అన్న పదములోన
2నాన్న అన్న పిలుపే
నీకు
నవకాంతికి నాందిరా
నడకను నేర్పించునురా
నలుగురిలో
గుర్తింపునిచ్చునురా
నడకను నేర్పించునురా
3తాతయ్య అన్న పిలుపే నీకు
తరతరాల తరగని సంపదరా
నానమ్మ అన్న పిలుపే నీకు
నా అన్నవాళ్ళను దగ్గర చేయునురా
4అమ్మమ్మ అన్న పిలుపే నీకు
ఆనందాన్ని పంచునురా
ఐనవాళ్ళందరిని
ఒక్కటిగా చేయునురా
5అన్నయ్య అన్న పిలుపే నీకు
శ్రీరామ రక్షరా
అమ్మా నాన్న పిలుపులోనే
అన్న నిండి ఉన్నదురా
6వదినమ్మ పిలుపులోన నీకు
అమ్మనే కనిపించునురా
అలసటదూరం చేయునురా
అన్నింటినిచక్కబెట్టునురా
తెలుగుభాషమాట్లాడుమురా
7అక్కయ్య అన్న పిలుపే నీకు
అమృతాన్ని పంచునురా
నీ జీవితం ముక్కలవకుండా
కాపాడునురాజి
8చెల్లెమ్మ అన్న పిలుపే నీకు
చెలిమిని పెంచునురా
అమ్మ ప్రేమలాగ
అనురాగం పంచునురా
9బావగారూ అన్న పిలుపే నీకు
బాధ్యతలను గుర్తుచేయునురా
బంగారు భవిష్యత్తుకు
బాటలు వేయునురా
10తమ్ముడూ అన్న పిలుపే నీకు
తోడుగా నిలుచునురా
ఆత్మీయులందరికంటె
ముందు ప్రేమ కురిపించునురా
11మరదలు పిలుపే నీకు
మాణిక్యవీణ మీటునురా
ఆటపట్టించడానికి నీకు
ఆటవిడుపురా
12మరిదిగారు అన్న పిలుపే
మదిలో ప్రేమ ఉప్పొంగునురా
కొడుకులాగ భావించి
కొసిరి కొసిరి తినిపించునురా
13అత్తయ్య పిలుపులోన ఎంతో
కొత్తదనమున్నదిరాజి
కొత్తవారినందరిని
సొంతవారిగా చేయునురా
14 మామయ్య అన్న పిలుపే నీకు
మర్యాదనునేర్పునురాజి
లోకమంత నిన్నెల్లప్పుడు
లోకువగా చూడదురా
తెలుగు భాష మాట్లాడుమురా
15అర్థాంగి అన్న పదం నీలో
సగభాగం అవునురా
విడవకుండా నీతో
నీడలా తోడుండునురా
16అమ్మ తర్వాత ఆలి
అనురాగం కురిపించునురా
కష్టసుఖాలలో నీకు
కలకాలం వెంటుండునురా
17కొడుకు అన్న పిలుపే నీకు
కోటివరాల మూటరా
కూతురన్నమాటనే నీకు
కోటికాంతుల దివ్యజ్యోతిరా
18కోడలు అన్న పిలుపే నీకు
కొత్త కాంతినిచ్చునురా
కన్న కూతురిలాగా
కంటివెలుగవునురా
తెలుగుభాష మాట్లాడుమురా
19అల్లుడన్న పిలుపే నీకు
అనురాగం పెంచునురా
అండగా ఉండి అందరిలో
గుర్తింపు నిచ్చునురా
20ఆసియా ఖండమందైనా
అమెరికా దేశమందైనా
జాతులు, మతాలు వేరైనా
జనులందరు మెచ్చునురా
21ఏ దేశమందున్నా
ఎన్ని భాషలు నేర్చినా
తెలుగు భాషకున్న విలువను
పెంచుమురా దశదిశలా
తెలుగు భాష మాట్లాడుమురా
అమ్మను మురిపించునురా
అందరిని ఒక్కటిగా చేయునురా
ఆనందం వెల్లి విరియునురా

మాతృభాషమీదఅభిమానంతో ఈ కవిత్వాన్ని రచించడం ఆనందంగా ఉందని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం




**నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీ బిజెపికి అభ్యర్థికి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరే**

**అక్షర విజేత,చొప్పదండి:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంది. ఊట్కూరి నరేందర్ రెడ్డి విజయం సాధించే వరకు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి అని పిలుపునిచ్చిన

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్

గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది ల్,పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయి.

నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన మీరే అవుతుంది.

గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్టపద్లను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసు.

నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యాసంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి. వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుడు నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది.

పట్టభద్రుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి. నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.

ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశు రాం, నేరల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషా దినోత్సవంలో చిన్నారుల ప్రతిభాపాటవాల ప్రదర్శన



**ప్రాథమిక పాఠశాల ముడుమాల**

**అక్షర విజేత కృష్ణ**

కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తరగతి వారిగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు పాఠ్యపుస్తకాలలోని వర్ణమాల, అమ్మ పాట, తెలుగు సంవత్సరాలు, తెలుగు మాసాలు, ఐలమ్మ కథ, వేములు పూసే వేములు కాసే, చెట్టు కథ, తీయతేనీయ సోన నా తెలంగాణ, ఎరుక చెబుతాం సోది చెబుతాం, తదితర అంశాలపై ప్రదర్శించిన కృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మ భాష అయిన తెలుగులో అందరు చక్కగా చదవడం, రాయడం నేర్చుకోవాలని, మంచి దస్తూరి గల వ్రాత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించనైనది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, దిందప్ప, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శ్రావణి, సర్వీస్ పర్సన్స్ సోఫీ తదితరులు పాల్గొన్నారు..



# పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి





అక్షర విజేత సిద్దిపేట

శుక్రవారం మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల %ట% ఉపాధ్యాయ నియోజకవర్గం మరియు వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధిం చిన ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లు పై ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈనెల 25వ తేదీలో గా ఓటర్లకు పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌలభ్యం కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస వసతులను కల్పించాలని అన్నారు. జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు పాటించాల్సిన నియమాలు వివరాలు ఏర్పాటు చేయాలని, ఓటింగ్ వివరాలను సమయానికి ఎప్పటికప్పుడు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ స్లిప్పులు పంపిణి ఈనెల 25 వరకు పూర్తి చేస్తామని అన్నారు. సిబ్బంది కి మొదటి విడత శిక్షణ నిర్వహించామని, రెండో విడత శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

## మాతృభాష కంటే మాధుర్యమే లేదు

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.నిక్కత్ అంజుమ్



అక్షర విజేత గజ్వేల్:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.నిక్కత్ అంజుమ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను కాపాడుకుంటూ పరభాష జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ గణపతి రావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే చాలా గిరిజన భాషలు కనుమరుగయ్యాని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆయా గిరిజనులకు పైనే ఉందని సూచించారు. కళాశాల ఐక్యు ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ మాతృభాషలో పట్టు ఉంటే ఎన్ని భాషలు అయినా సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్. ఆర్ మహేందర్రెడ్డి మాతృభాషలో పట్టు సాధిస్తే మిగతా సబ్జెక్టుల విషయాలు సులభంగా అర్థమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనికి

## అడిషనల్ డిఆర్ డిఏ బాలకిషన్

## ఎంపీఓ శాంతి, ఎంపీడీవో అశోక్ కుమార్



అక్షర విజేత గజ్వేల్:

మర్కూక్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అడిషనల్ డిఆర్ డి ఏ బాలకిషన్,ఎంపీఓ శాంతి, ఎంపీడీవో అశోక్ ఆకస్మిక తనికి నిర్వహించారు. పాఠశాలలో ఉన్న సమస్యలు,మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి వంటగది భోజనశాల స్టోర్ రూమ్ ను పరిశీలించారు. త్రాగునీటి నీ పరిశీలించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన డ్రైనేజీ ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పున పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, సెక్రెటరీ శ్రీనివాస్, స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహా శివరాత్రి మహోత్సవానికి ఆహ్వాన పత్రిక



అక్షర విజేత, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన శ్రీశ్రీశ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షములతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడంలో నా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి చందు, ప్రభాకర్, నాగరాజు పటేల్, నరేష్, మహేష్, వైభవ్, పవన్, శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విజయం ఆత్మవిశ్వాసం పెంచింది

## ఏకలవ్య కబడ్డీ క్లబ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్



అక్షర విజేత గజ్వేల్ :

వికారాబాద్ లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ అంతర జిల్లాల బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ లో సిద్దిపేట వర్సెస్ పెద్దపల్లి జిల్లాల మధ్య పోటీలు జరగగా సిద్దిపేట జిల్లా బాలుర జట్టు 20 పాయింట్ల తేడాతో సిద్దిపేట జిల్లా సబ్ జూనియర్ బాలుర జట్టు మొదటి విజయం సాధించినట్లు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తెలిపారు. నెల రోజుల నుండి సిద్దిపేట జిల్లా బాలుర జట్టుకు ఏకలవ్య కబడ్డీ క్లబ్ ఏకలవ్య కబడ్డీ క్లబ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి పంపించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఏకలవ్య కబడ్డీ క్లబ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.



# సిద్దిపేటలోని నర్సాపూర్ చౌరస్తాలో బోదాసు శ్రీనివాసును హత్య చేసిన కేసులో నిందితుడు అరెస్ట్




అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట ఏసీపి మధు, కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుని వివరాలు పర్వతం రాజు తండ్రి పెంటయ్య, వయస్సు 40 సంవత్సరములు, నివాసం బుడిగె జంగాల కాలనీ రేకుర్తి గ్రామం, కరీంనగర్ పట్టణం కెసిఆర్ నగర్ కి చెందిన బోదాసు సంధ్య, ఇచ్చిన ఫిర్యాది తన బర్త బోదాసు శ్రీనువాసు ను హత్యా చేసిన నిందితుడి పర్వతం రాజు తండ్రి పెంటయ్య మృతుడికి మధ్య స్నేహం కలదు. నిందితుడు గత కొంతకాలంగా తన బార్య పిల్లతో దూరంగా ఉంటునాడు . 19తారీఖు.02నెల.2025 నాడు నిందితుడికి మృతుడు బోదాసు శ్రీనివాస్ కనిపించగా అతనిని నర్సాపూర్ చౌరస్తాలో గల నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగులోకి తీసుకొని వెళ్లి శ్రీనివాస్ కూ బాగా మద్యం తాగించి అతను తాగి పడిపోగానే ఆతనితో హెూమియో సెక్స్ చేస్తుండగా శ్రీనివాస్ కి మేలుకువ్వ వచ్చి ఇలా చేస్తున్నావని ప్రతిఘటించగా పై నిందితుడు శ్రీనివాస్ నూ కర్రతో కొట్టి చంపినాడు. తర్వాత అక్కడినుండి పారిపోగా శుక్రవారం రోజు సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మరియు సిబ్బందితో కలిసి నిందితున్ని పట్టుకొని విచారించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. సిద్దిపేట ఏసీపీ మధు, ఒక ప్రకటనలో తెలిపారు.

## వీరం రెడ్డి వీరారెడ్డి భౌతికాయానిపై నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండల పరిధిలో ని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వీరం రెడ్డిశంబిరెడ్డి పరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరం రెడ్డి అంజిరెడ్డి తండ్రి వీరారెడ్డి అకాల మరణం బిఆర్ఎస్ పార్టీ కు పరెడ్డిగూడెం గ్రామ ప్రజలకు తీరని లోటని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండప్రమీల వెంకటరమణారెడ్డిఅన్నారు వీరారెడ్డి మరణం చాలా బాధాకరమైన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి పార్థివ దేహం పైపూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య నట్టేసైదయ్య మూలగుండ్ల ప్రతాప్ రెడ్డి గుర్రం సీతారామరెడ్డి మైనార్టీ నాయకులు షేక్ దస్తగిరి అమరవరపు నగేష్ బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత..

శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి..







అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.. పెద్ద శంకరపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఆత్మలింగ శివాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోపూజ గణపతి పూజ స్వస్తి వాచనం ద్వారక పూజ అఖండ దీపారాధన మాతృక వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండప పూజ అగ్ని ప్రతిష్టాపన ఆవాహిత స్థాపిత దేవత హవనం లాంటి కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 23వ తేదీ నాడు ఉదయం మూల నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఆత్మ లింగ శివాలయంలో లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని తెలిపారు.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో సర్వేశ్వర అంబికా శివయోగి స్వామీజీ .. సోమయ్య అప్ప మహారాజ్.. గిరి మహారాజ్.. కిని మహారాజ్.. సంగ్రామ్ మహారాజ్.. పాల్గొనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోండి

ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి.

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పై అవగాహన ఉన్న కూర రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట మండలంలో కూర రగోతం రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు అనంతరం ఎస్టియు భవనంలో విలేకరులతో మాట్లాడారు గత ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా ఉండి ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి రగోతం రెడ్డి అని అన్నారు అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యలు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఎస్టీయూ పనిచేస్తుందని సమస్యలపై అవగాహన ఉన్న కూర రగో త్తమ్ రెడ్డికి ఎస్ టి యు మద్దతిస్తుందని అన్నారు 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూర రఘో త్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మాజీ అధ్యక్షులు బోండ్ల శ్రీనివాస్ విశ్రాంత ఉపాధ్యాయులు పి ఆర్ టి యు జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి ఎస్ టూయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# నెరవేరిన గ్రామస్తుల కల,ఫలించిన అశోక్ సాదుల కృషి!!





అక్షర విజేత శివంపేట.

శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, భీమ్లాతాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా రోడ్డు రావాలని మా గ్రామస్తుల కల, నేడు ఆ కల నిజమైన వేళ అని అందుకు కారణం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు. గతంలో ఈ రోడ్డు బాగలేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారని పోతులబోగూడ నుండి నవాబుపేట వరకు రోడ్డు కావాలని అశోక్ సాదుల చాలా సంవత్సరాల నుండి ఉద్యమాలు, పోరాటాలు మరియు భిక్షాటన చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని కలిసి ఈ రోడ్డు గురించి విన్నవించుకోవడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తో చాలాసార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ఫోన్లో మాట్లాడుతూ మాకు రోడ్డు కావాలని అడిగినందుకు నాపై కేసులు పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు.గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ను కలిసి అశోక్ సాదుల ప్రజా సంగ్రామ యాత్రకు గ్రామ ప్రజలను భారీ ఎత్తున తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా సిఆర్ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్స్ లో నుండి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ దొరకడం లేదని కాలయాపన చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలైన నత్త నడకన సాగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను అశోక్ కలిసి నిధులు మంజూరైన కూడ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎంపీకి వివరించగా అధికారులతో ఆఫీసర్లతో మాట్లాడి రోడ్డు పనులు వేగవంతం చేపించి పూర్తి చేపించడం జరిగిందని అన్నారు. ఆయన ఇన్నాళ్లు చేసిన కృషికి ఫలితం దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరపున దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే చండీ, భోజ్య తాండ, రెడ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాల మీదుగా రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలియజేశారు. అది పూర్తయిన వెంటనే గోమారంలో మన ప్రధాని నరేంద్ర మోడీ కి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అంటే నీకెందుకంత భయం..!

**-కేసిఆర్ వ్యాఖ్యలపై టీడీపీ మండిపాటు**
**-తెలంగాణను నాశనం చేసిందే కెసిఆర్ కుటుంబం**
**-ఏవిజన్ లేని నాయకుడు కేసిఆర్**
**-చంద్రబాబు జోలికి వస్తే ఖబడ్దార్**
**- కేసిఆర్ పై ఏతొండ రాజేందర్ ఫైర్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎందుకంత భయమని టిడిపి నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో రూపంలో తెలంగాణ రాజకీయాల్లో వస్తున్నారని కెసిఆర్ ఇటీవలే వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమని రాజేందర్ విమర్శించారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్ధ బుద్ధితో వ్యవహరించిన "కేసీఆర్" చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 20-20 విజన్ ద్వారా అభివృద్ధి చేశారని అదేవిధంగా ప్రస్తుత తరుణంలో 2047 విజన్ కలిగిన నాయకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏవిజన్ లేని నాయకుడని అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఉమ్మడి రాష్ట్రాల ప్రాంతీయ వైశ్యామ్యాలను రెచ్చగొట్టి ఇరు ప్రాంతాలను విడదీసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాలికి ముళ్ళు గుచ్చితే పంటితో తీస్తానని చెప్పిన కేసీఆర్ చంద్రబాబుపై విషం కక్కుతుండడం ఆశ్చర్యం వేస్తుందని అని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఎన్.ఎస్.యు.ఐ కమిటీలు నియమం

**-రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు వివేక్ స్వామి**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు యడవల్లి వివేక్ స్వామి, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణురాజ్ తో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పలువురు ఎన్.ఎస్.యు.ఐ నాయకులను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ, మండల స్థాయి కోఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందనీ, నిజామాబాద్ జిల్లాకు ఇంతకు ముందు ఎన్.ఎస్.యు.ఐ ఇంచార్జిగా రావడం జరిగిందని, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ నాయకులతో ఎంతో మంచి సంబంధం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ ఇంచార్జిలను నియమించడం జరిగిందన్నారు. మండల కమిటీలను కూడా నియమించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంస్థగా పార్టీ ఏ ఆదేశం ఇచ్చిన ఎలా నిర్వహించాలనే విషయంపై ఎన్.ఎస్.యు.ఐ నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్.ఎస్.యు.ఐ నాయకులు వారే అభ్యర్థిగా భావించి ప్రతి పట్టభద్రుని వద్దకు వెళ్లి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేయించాలన్నారు. ఎన్.ఎస్.యు.ఐ బలంగా పనిచేసినప్పుడే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించగలమని, విద్యార్థి అనుబంధ సంస్థగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్.ఎస్.యు.ఐ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, వరుణ్, నికిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులంత ఏకమై కాంగ్రెస్ చీకటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాత ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచినాక రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలి రిటైర్డ్ బినిఫిట్స్ కూడా సరిగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగతతో యువత ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పరిమితం అవుతుంటే మరోవైపు రిటైర్మెంట్ కాలపరిమితి పెంచుతు ఉద్యోగులపైన భారం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. 8వేల కోట్లపై చిలుకు ఫీ రేంబర్స్మెంట్ బకాయిల కారణంగా నేడు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు, గ్యారంటీలు, డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటి కూడా అమలుచేయకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమైపోయాయని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చాకే పట్టభద్రులను ఓటు అడగాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ధి చెప్పాలంటే మేధావులు అంత ఏకం కావాలని ప్రశ్నించే గొంతుకులైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, సెక్రటరీ భోజగౌడ్, ట్రెజరర్ ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు పనులు పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు! బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం!!



అక్షర విజేత శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి రోడ్డు మొదటి విడుతలో రోడ్డు పనులు పూర్తి కావడంపై తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలకు ప్రత్యే కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈ రోడ్డు బీటీ రోడ్డు శిథిలావస్థకు చేరి గుంతలతో కొన్నేళ్లుగా అవస్థలు ఎదురుకున్న ప్రజలు, ప్రయాణికులు మొదటివిడుత రోడ్డు పూర్తి కావడంతో అవస్థలకు స్వస్తి పలికారన్నారు. గత బీఆర్ఎస్ హాయంలో తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ హాయంలో నిధులు మంజూరు కావడంతో శివ్వంపేట మండలం ఉసిరికపల్లి, భీమ్లతండా, శంకర్అండా, పాంబండ, పోతులబొగుడ గ్రామాల ప్రజలకు అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అప్పటి రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా పనులకు శంఖుస్థాపన చేసిన విషయం విధితమే. మొదటి విడుతలో రోడ్డు పనులు ప్రారంభమై నత్తనడకన సాగడంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పై అధికారులను ఎప్పటికప్పుడు రోడ్డు పనులపై ఆరాతీసి పనులను వేగవంతం అయ్యేలా కృషి చేసినందుకు పరిసర గ్రామాల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ హాయంలోనే మండలంలోని తౌర్యతండాకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు రూ. కోటి54లక్షలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. రెండవ విడుతలో చండి గ్రామం నుంచి గోమారం మీదుగా అనంతారం చౌరస్తా వరకు రోడ్డు పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి మాజీ సర్పంచ్ మర్రి గోపాల్ రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు పోతరాజు లింగం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి




అక్షర విజేత సిద్ధిపేట

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సిద్దిపేట జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు అన్నారు. సిద్దిపేట బ్లాక్ 16 మండలాలు, 3 మున్సిపాలిటీల డిసెంబర్ 2024 త్రైమాసికానికి సంబంధించిన జె ఎం ఎల్ బి సి/ బి ఎల్ బి సి సమావేశాలు సిద్దిపేటలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆయన వెంట నాబార్డ్ డి డి ఎమ్ నికిల్ రెడ్డి, పశువైద్య శాఖ జే డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులను చితకబాదిన ఇంటర్మీడియట్ విద్యార్థులు

**రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో ఘటన**

**-గాడి తప్పుతున్న విద్యార్థులు**

**-పట్టించుకోని డైరెక్టర్ ప్రిన్సిపాల్**

**-గతంలో కూడా సంఘటన**

**-తల్లిదండ్రుల ఆందోళన**

**-విద్యార్థులను గోప్యంగా ఆసుపత్రికి తరలించిన సైనిక్ సిబ్బంది**

**-కఠిన చర్యలు తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు**




అక్షర విజేత,చొప్పదండి:

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి చదువుతున్న విద్యార్థులను చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ విషయాన్ని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ గోప్యంగా ఉంచి విద్యార్థులకు వైద్య సేవలు అందించినట్లు సమాచారం వివరాల్లోకి వెళితే ఈనెల 20న సాయంత్రం ఇంటర్మీడియట్ విద్యార్థులు 10 మంది కలిసి పదో తరగతి చదువుతున్న 8 మంది విద్యార్థులపై భౌతికంగా దాడి చేశారు ఈ దాడిలో కొందరికి గాయాలు కాగా రాత్రి కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వాసనీయ సమాచారం ప్రిన్సిపల్ సైనిక్ స్కూల్ డైరెక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు విషయం తెలిసిన తల్లిదండ్రులు శుక్రవారం మధ్యాహ్నం సైనిక్ పాఠశాల కు చేరుకొని ఆందోళన నిర్వహించారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆందోళన నిర్వహించారు సంఘటన స్థలానికి ఎస్సై గొల్లపల్లి అనూష చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో మాట్లాడారు గతంలో కూడా పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను దాడి చేసిన సంఘటన కూడా చోటుచేసుకుంది మళ్లీ ఇలాంటి సంఘటనలు పునారవృతం అవుతున్నాయి ఇదిలా ఉండగా విద్యార్థులు కొందరు మత్తుపదార్థాలకు బానిస అవుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి సైనిక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మద్యం సేవిస్తున్నారని సంఘటనలు కూడా జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రిన్సిపల్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులను పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు పిల్లలను విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి పంపిస్తే క్రమశిక్షణ లేకుండా చేస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రిన్సిపాల్ ను డైరెక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013గురించి టీఎన్జీవో భవనంలో అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్ధిపేట

శుక్రవారం రోజు 21 తారీకు / 02 నెల / 2025 న మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళ సాధికారత కేంద్రం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయం తో పని ప్రదేశాల లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 గురించి టీఎన్జీవో భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జ్ స్వాతి రెడ్డి మరియు జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ హాజరై చట్టం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అంతర్గత కమిటీ మెంబర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు , వివిధ స్థాయిల మహిళ సమైక్య సభ్యులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు హాజరు కావడం జరిగింది.

## ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధనా చేశారు. కార్యక్రమంలో డీఈఓ గా ఆంజనేయులు. ఎంఈఓ గా శివకుమార్. ప్రధానోపాధ్యాయులుగా నరసింహ గౌడ్. ఉపాధ్యాయులుగా సుస్మిత వైష్ణవి .తుకారం పరశురాం.చిరంజీవి.మురళీకృష్ణ .రాజు లోకేష. వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుష్మ. ఉపాధ్యాయులు ఆనంద్. స్రవంతి. సచిన్ కుమార్ పర్యవేక్షించారు.

## ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**అక్షర విజేత, ఏర్గట్ల**

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రముఖ కవి పద్య విశారదగా గుర్తింపు పొందిన తల్లా వజ్జుల మహేష్ బాబు రాసిన తెలుగు వాణి శతకాన్ని, నలుగురు విద్యార్థులు పద్యధారణ చేశారు. విద్యార్థులకు మాతృభాష గొప్పతనాన్ని తెలిపే కథల, కవితల, వ్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భముగా విద్యార్థులు చదువు గొప్ప తనం తెలిపే నాటికను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ, ఎవరి మాతృభాష వారికి గొప్పదని, ముందు మాతృభాషను చక్కగా నేర్చుకుంటే మిగతా భాషలలో ప్రావీణ్యం సాధించవచ్చని, ప్రతి ఒక్కరు తెలుగు భాషపట్ల అమితమైన ఆసక్తిని కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు భాషా పండితులు గంగాధర్, ప్రవీణ్ శర్మను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రసాద్, పవన్, విజయ్, శ్రీనివాస్ నరేష్ రాజేందర్, గంగా మోహన్, ట్వింకిల్, సబిత, కొమలి పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ దాడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీప్రియ నగర్ లోని వ్యభిచార గృహంపై శుక్రవారం దాడిచేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య తెలిపారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో దాడి చేసి నిర్వాహకురాలిని, 2 బాధిత మహిళలను, 2విటులను అరెస్ట్ చెసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 670 నగదు, 5 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించనట్లు

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్షా

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 11 మందికి ట్రాఫిక్ ఏసిపి నారాయణ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 11 మందికి 15000 జరిమానా విధించి, ఆర్.మురళి, డి.వెంకట్రాంరెడ్డి, దేశెట్టి సుధాకర్ వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.

# మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం బందు సంపూర్ణ

## మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి

**అక్షర విజేత, దేవరకొండ**

దేవరకొండ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఇంపరికల్ డేటా తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే తీరును ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు కళాశాలలు బ్యాంకులు ప్రభుత్వ రంగ ప్రైవేట్ రంగ సంస్థలన్నీ అదేవిధంగా వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా శుక్రవారం బందుకు దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలు అన్ని జూనియర్ డిగ్రీ కళాశాలలు మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ డిగ్రీ




కళాశాలలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ బందు పాటించారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బహుజన మేధావి ఏకుల రాజారావు, మలమహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, మాలమానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మెడ సైదులు, అంబేద్కర్, మాల మహానాడు కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు నారీమల్ల భాస్కర్, చేపూరి మురళి, మేడిపల్లి శేఖర్, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దారిదోపిడికి పాల్పడిన బిహారీ హమాలీలను అరెస్టు చేసిన పోలీసులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

కొత్తపేట్ గ్రామ శివారులో ఈ నెల 19న అర్ధరాత్రి దారిదోపిడికి పాల్పడిన ముగ్గురు బిహార్ హమాలీలను అరెస్ట్ చేసినట్లు నిజామబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ తెలిపారు. రూర్ల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల సిఐ మాట్లాడుతూ ఎడపల్లి మండలం కుర్నపల్లికి చెందిన ఫోటోగ్రాఫర్ గితేష్ నిజామాబాద్ లో తన పని ముగించుకుని బుధవారం రాత్రి బైక్ పై ఇంటికి వెళుతుండగా కొత్త పేట్ గ్రామం వద్ద ముగ్గురు వ్యక్తులు దాడిచేసి దోచుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కొత్త పేట్ శివారులోని శ్రీగంగా రైస్ మిల్ యజమాని గోపాల్ వద్ద హమాలీలుగా పని చేసే కుందన్, విజయ్, సుందర్ లను అదుపులోకి తీసుకుని విచారించడంతో వారే దారిదోపిడికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. 24 గంటల్లోను ముగ్గురు బిహార్ కు చెందిన హమాలీలను అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు చేధనలో ఎస్ఐ అరీఫ్, సిబ్బందిని సిఐ అభినందించారు.

## విప్లవం విందు భోజనం కాదు ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం

**సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్**

**అక్షర విజేత గరిడేపల్లి**



విప్లవం విందు బోజనం కాదని, అది ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం అని, అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్ధాంతంపై ఆదారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ అన్నారు. సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం లో పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత రాజకీయ అవకాశవాదులను, పదవి వ్యామోహా పరులను పార్టీ నుండి తొలగించడం వలన నేడు చంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్ష గట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్ధాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,అంతిమ యుద్ధం ప్రజలదే కానీ నరేంద్రమోదీ, అమిత్ షాలది కాదని అన్నారు. అడవిలో ఉన్న అపారమైన నిది, నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ, అంబానీలకు దోచిపెట్టే కుట్రలో బాగంగా ఆదివాసులను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో వందలాదిమందిని బిజెపి ప్రభుత్వం కాల్చి చంపుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యశోద'లో నమ్మశక్యం కాని అరుదైన శస్త్ర చికిత్స

**౨-నిజామాబాద్ లో కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**




సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులు నమ్మశక్యం కాని అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని యశోద హాస్పిటల్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ కె.ఎస్.కిరణ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని యశోద హాస్పిటల్ కేర్ సెంటర్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.యశోద హాస్పిటల్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ కిరణ్ శాస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లికి చెందిన ఫర్జానా బేగం అనే 52 సంవత్సరముల వయస్సుగల మహిళ తీవ్రమైన తలనొప్పి (పంటి భాగం, నుదురు, ముక్కు తదితర భాగాలు) ఇలా వచ్చినప్పుడల్లా అసహజ లక్షణాలతో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్కు వచ్చింది. రమారమి నెలకు రెండు సార్లు తిమ్మిర్లు, చూపు మందగించడం, తెలియకుండా కిందపడిపోవడం జరిగేది. ఇంకా కొన్నిసార్లు ముఖాకృతి మారటం, ముక్కు, నాలుక, దవడ పరిమాణం పెరగడం, పళ్ళ అరమరికలో మార్పు, మింగటంలో ఇబ్బంది, ఇతరత్రా సమస్యలు, చేతులు, వేళ్ళు వాపులు వంటి అనూహ్యమైన వ్యాధి లక్షణాలతో వచ్చింది. మేము ఆమెకు ఎం.ఆర్.ఐ. బ్రెయిన్ (ప్లెయిన్ అండ్ కాంట్రాస్ట్) చేయించి పెద్ద పిట్యూటరీ ట్యూమర్ గుర్తించడం జరిగింది. ఈ ట్యూమర్ ఉన్న గ్రోత్ హార్మోన్స్ సీక్రెషన్స్ వల్ల ఈ పై వ్యాధి లక్షణాలు కలిగాయి. నరానికి, నాడికి అతుక్కుని సంక్లిష్టంగా ఉన్న ఈ ట్యూమర్ను శస్త్ర చికిత్స సహాయంతో తొలగించా లని రోగి తరపు బంధువులకు వివరించామని, ముందుగా పేషంట్ కు కొన్ని రకాల ఉపశమనం మందులతో వైద్యం ప్రారంభించామన్నారు. అవి కూడా ఇతర స్పెషలిస్ట సహాయంతో (ఇ.యన్.టి. సర్జన్, ఎండోక్రైనాలజిస్ట్), పిపిఐ, కార్టిజోన్స్, యాంటియ మటిక్స్ ఇతరత్రా బిపి మందులు ఇచ్చామని అన్నారు. ఈ శస్త్ర చికిత్స ద్వారా ట్యూమర్ ట్రాన్స్ ఎండోస్కోపిక్, ట్రాన్స్నాజల్ పద్ధతిలో దాదాపు పూర్తిగా తొలగించ డం జరిగిం దన్నారు. శస్త్ర చికిత్స అనంతరం మరల సి.టి. బ్రెయిన్ చేశామన్నారు. అందులో పూర్వపు లక్షణాలు, రక్తస్రావం, వాపు లాంటివి కనబడలేదని, న్యూరో హెచ్.డి.యు.లో ఒక రోజు ఉంచి, జనరల్ వార్డుకు మార్చడం జరిగింది. అసాధారణమైన ట్యూమర్తో తీవ్రంగా బాధపడుతున్న రోగికి శస్త్ర చికిత్స నిర్వహించి నమశక్యం కాని ఫలితాన్ని రాబట్టామన్నారు. సర్జరీ అనంతరం రోగిని స్థిరమైన స్థితిలో డిశార్జ్ చేశాము. తలనొప్పి, సర్జరీకి ముందు ఉన్న సమస్యల నుండి దాదాపు ఉపశమనం లభించిందని, శస్త్ర చికిత్సను డాక్టర్లు కె.ఎస్.కిరణ్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, యశోద హాస్పిటల్, విజయవంతంగా నిర్వహించారు. విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు

**-జిల్లా వైద్యశాఖ అధికారిని రాజశ్రీ హెచ్చరిక**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ, గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. ఏ స్కానింగ్ కేంద్రంలో, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగ అని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడును.మెడికల్ షాపుల్లో ఆబార్షన్ కొరకు వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే అమ్మ రాదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదు అన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై , బ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడాఓ పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం రెండు దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్ ద్వితీ, పిల్లల వైద్యులు డాక్టర్ పి.ప్రసన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ బి.బిందు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, ఆరోగ్య చైతన్య వేదిక నుండి ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుండి మాధురి, డెమో నాగలక్ష్మి, డిహెచ్ఈజి వేణుగోపాల్, దేవేందర్ హాజరయ్యారు.

## అక్రమ ఇసుక డంపు పై పోలీసుల కొరడా

**అక్షర విజేత గజ్వేల్:**

అక్రమంగా డంపు చేసిన 200 టన్నుల ఇసుకను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరు పల్లి పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వివరాలుచిరుకూరి నాగేశ్వరరావు తండ్రి నాగయ్య నివాసం హైదరాబాద్ పట్టణం మంగోల్ గ్రామ శివారులో పై నిందితుడు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసి ఎక్కువ రేటుకు



విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కుకునూరు పల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులనుస్వాధీనపరుచుకున్నారుకుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com